పత్రికా ప్రకటన                                                    తేది.18-01-2019

తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ శుక్రవారం న్యూ ఢిల్లీలో కేంద్ర ప్రభుత్వ మహిళా శిశు సంక్షేమ శాఖ అదనపు కార్యదర్శి, కేంద్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఇంచార్జీ చైర్మన్ అజయ్ టర్కీ ని కలిసి సమావేశమయ్యారు. గంట పాటు జరిగిన ఈ సమావేశంలో కేంద్ర ప్రభుత్వం నుంచి రాష్ట్రంలో వర్కింగ్ ఉమెన్స్ హాస్టళ్లను ఏర్పాటు చేసి వాటి నిర్వహణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డుకు అప్పగించాలని, నిర్భయ యాక్టు కింద అవగాహన కార్యక్రమాలు చేపట్టేలా చూడాలని, మహిళలకు ప్రత్యేకించి వొకేషనల్ ట్రేయినింగ్ అవగాహన కార్యక్రమాలు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు ఆధ్వర్యంలో నిర్వర్తించేలా ఆదేశాలు జారీ చేయాలని అదనపు కార్యదర్శి అజయ్ టర్కీని కోరినట్లు రాగం సుజాత యాదవ్ తెలిపారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో పెరిగిన జిల్లాలను దృష్టిలో పెట్టుకుని మరిన్ని కుటుంబ సలహా కేంద్రాలను మంజూరు చేసి, తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు అభివృద్ధికి మరింత కృషి చేయాలని కోరగా అందుకు అజయ్ టర్కీ సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ బోర్డు చైర్పర్సన్ రాగం సుజాత యాదవ్ వెల్లడించారు.